జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 26 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీ సమీక్ష



వికారాబాద్ ప్రతినిధి మార్చి 25(ప్రజా జ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతలు, పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణపై ఆమె అధికారుల తో చర్చించారు. ముఖ్యంగా దొంగతనాల నియంత్రణ, కేసుల త్వరితగతిన ఛేదన, రికవరీ శాతం

## 99 రోజుల కార్యాచరణకు

# కట్టుదిట్టమైన ప్రణాళికలు

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




వికారాబాద్ ప్రతినిధి, మార్చి 25(ప్రజా జ్యోతి): జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2 నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించేలా ముందస్తు ప్రణాళికలు



## పాలకుల వివక్ష కు వ్యతిరేకంగా...

# కదంతొక్కిన కలం కార్మికులు

కుత్బుల్లాపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి )

జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు.



## మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరాగాంధీ సొసైటీలోని నకిలీ కేకుల కంపెనీపై పోలీసులు దాడులు

**-ముగ్గురు నిందితులు అఫ్రిది అన్సారి, యాసిన్, ఖత్రేషన్ అరెస్ట్**

**-నిందితుల నుండి 150 కేజీల కేకులు,20 కేజీల బేకింగ్ పౌడర్, 120 కేజీల డాల్డా, కుళ్లిపోయిన 330 గుడ్లు, 25 కేజీల మిల్క్ పౌడర్ స్వాధీనం**





## అనుమతి లేని మద్యం తెచ్చిన, విక్రయించిన

# కఠిన చర్యలు తప్పవు



**రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ**

**- శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 నెలలో 103 అక్రమ మద్యం కేసులు**

**-6,859 మద్యం బాటిల్లు, 44 బీర్ బాటిలను, రోడ్డు రూలర్ తో ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు**

# వెంకట్ రెడ్డి నగర్ కాలనీ సమస్యలు స్పందించిన ఆకారపు అరుణ్ పటేల్






**ఉప్పల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి** వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అరుణ్ చొరవ తీసుకున్నారు. కాలనీ వాసుల విన్నపం మేరకు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించారు మంచినీటి వృథాకు అడ్డుకట్ట గత ఏడాది కాలంగా కాలనీలో మంచినీటి పైప్‌లైన్లు లీక్ అవుతూ నీరు 3 కిలోమీటర్ల వరకు వృథా అవుతుండటాన్ని కాలనీ వాసులు ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట రెడ్డి నగర్ డివిజన్ ప్రజలు కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన, అధికారులను ఏఈ తిరుపతి లైన్మెన్ విజయ్ ని అక్కడికి పిలిపించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. డ్రైనేజీ సమస్యపై పర్యవేక్షణ అంజయ్య షాప్ గల్లీ భూమయ్య గల్లీలో డ్రైనేజీ లీక్ అవుతుంది స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య తీవ్రతను గుర్తించిన అరుణ్ పటేల్ అధికారులతో మాట్లాడి కొత్త పైప్ లైన్ ఎస్టిమేషన్ వేయమని చెప్పడం జరిగింది. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెంటనేఅధికారులతో మాట్లాడిపించి సాంక్షన్ చేపిస్తారని చెప్పడం జరిగింది స్థానిక సమస్యల పట్ల ఇంత వేగంగా స్పందించి, పనులు చేపట్టిన అరుణ్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ శ్రీనివాస్ మల్లేష్ శ్రీను రాజేష్ యశ్వంత్ ప్రశాంతి సంధ్య ప్రవీణ పద్మావతి రాంబాయి మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రూ. 5.80 లక్షల నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ పట్టివేత

## - ఎక్సైజ్ కమిషనర్ సి. హరి కిరణ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం
## - 25 మందికి నోటీసులు ఢిల్లీ, గోవా నుంచి ఎన్డీపీఎల్ మద్యం రాక






**శేరిలింగంపల్లి, మార్చ్ 25 (ప్రజాజ్యోతి):** మద్యం తక్కువ ధరలకు లభిస్తుందని తాగినంతా తాగి.. ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి కొందరు అక్రమార్కులు డజన్ల కొద్ది మద్యం బాటిళ్లను తెలంగాణకు ఎయిర్ ఫోర్టల ద్వారా తీసుక వస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యాన్ని తెలంగాణలో తీసుక రావద్దని, పట్టుకుంటే కేసులు అవుతాయని తెలిసినా.. కొందరు అక్రమార్కులు గోవా, ఢిల్లీ టూర్ల పేరుతో వెళ్లి ఢిల్లీ. గోవా ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో విమానాల్లోను, బస్సుల్లో, రైళ్లలో తీసుక వస్తున్నారు. పట్టుబడి పరువు తీసు కుంటున్నారు.. ఈ విషయాన్ని పసిగట్టిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం అదేశాల మేరకు ఎస్టీఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ టీమ్‌లు ప్రత్యేక నిఘా పెట్టి స్పెషల్ వాహనాల తనిఖీలు, రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తు ఎన్‌డీపీఎల్ ( నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్) ను పట్టుకున్నారు. బుధవారం తెల్లవారు జామున ఎయిర్ ఫోర్ట్‌కు సమీపంలో ఉన్న పహాడ్ షరీఫ్ వద్ద రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ పర్యవేక్షణలో ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్‌లు, సరూర్‌నగర్, మహేశ్వరం ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది. డీటీఎఫ్ టీమ్‌లు ఎక్సైజ్ సిబ్బంది కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రూ. 5.80 లక్షల విలువ చేసే 232 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి మద్యం బాటిళ్లను తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు. 25 మంది 35 బి ఎన్ ఎస్ యాక్ట్ మేరకు నోటీసులు ఇచ్చారు. మద్యం బాటిళ్లను సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. పెద్ద మొత్తంలో ఎన్‌డీపీఎల్ మద్యాన్ని పట్టుకున్నా రంగారెడ్డి టీమ్‌లకు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం, జాయింట్ కమిషనర్ అంజన రావు, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి. దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్‌లు అభినందించారు. ఏపీ బ్రీజర్ అమ్మకాలపై దాడులు.. తెలంగాణలో బ్రీజర్ నిల్వలు తక్కువగా ఉన్నాయనే ప్రచారంతో కొందరు మద్యం వ్యాపారులు ఏపీ ప్రాంతానికి చెందిన బ్రీజర్ అమ్మకాలు చేపడుతున్నారనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి కూకట్‌పల్లి ప్రాంతంలోని 034 మద్యం షాపుపై దాడులు నిర్వహించారు. 034 మద్యం దుకాణంలో 15 ఏపీకి చెందిన బ్రీజర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం దుకాణంలో పని చేసే నైకర్‌నామాపై కేసు నమోదు చేశారు. నిందితుడిని బ్రీజర్ బాటిళ్లను కూకట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.



# మల్కాజిగిరి కమిషనర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఉప్పల్, మార్చి 25 ప్రజా జ్యోతి** నూతనంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణ రెడ్డి, ఐఏఎస్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకుడు మనోహర్, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ, జర్నలిస్టు సంఘ నాయకుడు సంతోష్ తదితరులు కమిషనర్ కార్యాలయంలో సమావేశమయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వారు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో షెడ్యూల్డ్ కులాలు, అనగారిన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# "సంకల్పం" రిలీజ్‌కు సిద్ధమైన లఘు చిత్రం

## - ప్రయోగాత్మకంగా లఘు చిత్రంలో పాట ను చేర్చిన దర్శక నిర్మాతలు




**ఉప్పల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి** పార్వతమ్మ నరిమి ప్రొడ్యూసర్ గా మెండేస్ బుక్ సంస్థ నుండి ఆనంద నర్సింహా రెడ్డి నిర్మాణ పర్య వేక్షణలో న సంకల్పం లఘు చిత్రము అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని రిలీజ్ కి రెడీ అయ్యింది త్వరలో మీ ముందుకు రానుంది ఈ ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నరిమి నాగిరెడ్డి మాట్లాడుతూ కంటెంట్ ప్రజలకి మంచి మెసేజ్ ఇచ్చే చిత్రం అని దర్శకుడు తెలిపారు ప్రత్యేకంగా ఎడుగురి జ్యోతి రాసిన పాటని లఘు చిత్రంలో చేర్చడం ప్రయోగాత్మకమని ఈ చిత్రం లో సాంగ్ చాలా బాగుంటుంది అని దర్శకుడు తెలిపారు.

# ఈ మొబిలిటీ విభాగంలో కేకేఎల్ గ్రూప్ తెలంగాణలో తొలి అడుగు

## దండుస్ ఇవి కేకేఎల్ డీలర్ షిప్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ లోని నూతనంగా ఏర్పడినటువంటి ఈ మొబిలిటీ అడుగుపెట్టిన కేకేఎల్ గ్రూప్ సంస్థ హైదరాబాద్ లో తొలి డీలర్షిప్ దండు స్ ఎలక్ట్రికల్ వెహికల్స్ నూతనంగా ప్రారంభించబడినది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి కేకేఎల్ హైటెక్ ఇవి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ సి. ఎన్ గోపీనాథ్ రెడ్డి డీలర్ షిప్ ను ప్రారంభించారు తెలంగాణ మత్స్య శాఖ చైర్మన్ ఎం సాయికుమార్ కేకేఎల్ఎండి లకం షణ్ముఖం డైరెక్టర్ వెంకట్ గజం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశం వేగంగా కలుగుతుందని భారత దేశంలో అతి చిన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఈ మార్కెటింగ్ నుంచి ఆసక్తి చూపుతుందని ఈ సందర్భంగా అన్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఇంటికి ఈ బైకులు అవసరమని ఈ సందర్భంగా అన్నారు అన్నారు

# డంపింగ్ యార్డు కోసం 5 ఎకరాలు కేటాయించాలి

## - చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి
## - డంపింగ్ యార్డు కోసం ఆర్డీవో ఎమ్మార్వోలకు వినతి



**చేవెళ్ల మార్చి 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో చెత్త నిర్వహణ సమస్య రోజురోజుకీ తీవ్రమవుతున్న నేపథ్యంలో డంపింగ్ యార్డు కోసం 5 ఎకరాల భూమి కేటాయించాలని మున్సిపల్ ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. ఈ మేరకు ఆర్డీవో కె. పార్థ సింహారెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో శాశ్వత డంపింగ్ యార్డు లేకపోవడంతో చెత్త నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా వెంటనే స్థలం కేటాయించి యార్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వినతిపై ఆర్డీవో, తహసీల్దార్‌లు సానుకూలంగా స్పందిస్తూ తగిన స్థలాన్ని గుర్తించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చైర్‌పర్సన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, కుర్వ మంగమ్మ మల్లేష్, దూత మల్లేష్, కృష్ణ నాయక్‌తో పాటు నాయకులు యాదిరెడ్డి, చందు పాల్గొన్నారు.

## చిన్నారికి బిఎంఎస్ కార్మికుల ఆర్థిక సాయం

**- సంక్షేమ బోర్డు కార్డు ద్వారా కార్మికులకు ఎన్నో ప్రయోజనాలు**



**మేడ్చల్, మార్చి 25 (ప్రజాజ్యోతి):** అనాధగా మారిన చిన్నారి గౌతమి భవిష్యత్తుకు తమ వంతు కృషి, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బిఎంఎస్ మేడ్చల్ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, భార్గవ్ నాయుడు తెలిపారు. బుధవారం చిన్నారి కుటుంబంలోని ఒకరికి కార్మికుల వద్ద నుండి పోగుచేసిన రూ. 1 లక్ష 6 వేల నగదును మేడ్చల్ కేఎల్ఆర్ లోని బిఎంఎస్ కార్మికుల సంఘం కార్యాలయంలో అందజేశారు. గత సంవత్సరంలో చిన్నారి గౌతమి తల్లి మృతి అనంతరం మేస్త్రి పని చేసే తండ్రి చిన్నారిని వదిలి వెళ్లడంతో సదరు చిన్నారికి భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా నగదును పోగుచేసి అందించామని, చిన్నారికి ఇంకే అవసరం ఉన్నా మేడ్చల్ బిఎంఎస్ భవన నిర్మాణ కార్మికుల సంఘం అండగా నిలుస్తుందని కార్మికులు చెప్పారు. కార్మికులు సంక్షేమ బోర్డు అందించే కార్డులను పొందితే వారితోపాటు, కార్మికుడి కుటుంబ సభ్యులకు కూడా ఎన్నో ప్రయోజనాలు కార్డు ద్వారా లభిస్తాయని అన్నారు.

## తలకొండపల్లి నుండి బదిలీ అయిన ఎస్ఐకి ఘన సన్మానం



**తలకొండపల్లి మార్చ్25 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో గత రెండు సంవత్సరాలకు పైగా విధులు నిర్వర్తించే బదిలీపై వెళ్ళిన ఎస్ఐ ఎ. శ్రీకాంత్ ను బుధవారం తలకొండపల్లి పోలీస్ స్టేషను ఆవరణంలో ఎస్ఐని శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఇన్‌స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ... ఎస్ఐ శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవాలందించారన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ కు నిర్వచనం తెలిపారని కొనియాడారు. తలకొండపల్లి ప్రజల ఆదరాభిమానాలు పొందారని ఆయన పేర్కొన్నారు. ప్రజల మనిషిగా విశిష్ట సేవలందించి తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో బదిలీలు సహజముగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్ఐలు వెంకటేష్, శేఖర్, సీతారాం రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబులు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ మార్చ్ 25** బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపురంగా కలిసీ గూడు కుమార్ గూడు హరీష్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంగ మహేందర్ రెడ్డి కాలే నర్సింగ్ రాణి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థుల కోసం ముందడుగు వేసిన గరుగు రాజు ముదిరాజ్ మానవత్వం చాటిన వైస్ చైర్మన్

- టెన్త్ విద్యార్థుల కోసం ప్రత్యేక టీచర్ నియామకం
- సొంత డబ్బులతో జీతం
- విద్యార్థుల భవిష్యత్తు కోసం చొరవ తీసుకున్న ప్రజాప్రతినిధి
- జీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాసహాయం
- స్థానికంగా ప్రశంసలు వెల్లువ



**మొయినాబాద్ : మార్చ్ 25 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఒక ప్రజాప్రతినిధి చేసిన సహాయం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ తన మంచి మనసును చాటుకుంటూ టెన్త్ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. టీచర్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు అండగా నిలిచి వారి చదువుకు తోడ్పాటు అందించడం



విశేషంగా నిలిచింది. హిమాయత్‌నగర్ జెడ్‌పి హెచ్‌ఎస్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు ఆరు నెలల క్రితం ప్రమోషన్‌పై బదిలీ కావడంతో, ఆ స్థానంలో కొత్త టీచర్ నియామకం జరగలేదు. దీంతో టెన్త్ విద్యార్థులు గణితంలో వెనుకబడే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను తెలుసుకున్న గరుగు రాజు ముదిరాజ్ వెంటనే స్పందించి, విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకూడదనే ఉద్దేశంతో ముందుకొచ్చారు. జీ ఆర్ ఫౌండేషన్ తరఫున ప్రైవేట్ మ్యాథ్స్ టీచర్ మహేందర్‌ను నియమించి, విద్యార్థులకు నిరంతర బోధన అందేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా ఆయనకు సొంత డబ్బులతో జీతం అందజేసి విద్యాపట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. ఇది స్థానికంగా విశేష ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా గరుగు రాజు మాట్లాడుతూ, "విద్యార్థులే దేశ భవిష్యత్తుకు దిక్సూచి. వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలి" అని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల కోసం తాను ఎల్లప్పుడూ సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లయ్య, ప్రధానోపాధ్యాయురాలు జులేక సుల్తానా, ఉపాధ్యాయులు రాములు, అరుణ, శైలజ, భాగ్యలక్ష్మి, సుమిత్ర, సుగుణ, రవి, ఎస్ఎంసి చైర్మన్ మహేశ్వరి, 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో పెట్రోల్ బంక్ లు బంద్

**పెట్రోల్ బంకుల ముందు పడిగాపులు కాసిన వాహనదారులు**

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 25 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి అవసరానికి మించి అదనంగా పెట్రోల్ కొనుగోలు చేయవద్దని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. హయత్ నగర్ ప్రాంతంలో ఉన్న పెట్రోల్ బంకులు బుధవారం ఉదయం నుండి మూసివేయబడ్డాయి. దీంతో వాహనదారులు ఆందోళనకు గురై పెట్రోల్ కొరత వచ్చిందని ఆందోళనతో అందుబాటులో ఉన్న అన్ని పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి నిరాశతో వెళ్లడం కనిపించింది. ఆటోనగర్ లోని రెండు పెట్రోల్ బంకులు తెరిచి ఉండడంతో వాహనదారులు ఆ పెట్రోల్ బంకుల ముందు బారులు తీరడం కనిపించింది. హయత్ నగర్ నుండి కుంట్లూరు వెళ్లే రోడ్డులో గల భారత్ పెట్రోల్ బంక్ ముందు వాహనదారులు పెట్రోల్ కోసం ఇలా పెట్రోల్ బంక్ ముందు గుంపులుగా బారులు తీయడం కనిపించింది.



అసలు పెట్రోల్ డీజిల్ కొరత లేనప్పుడు వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా పెట్రోల్ బంకులు ఎందుకు మూసివేశారని పలువురు వాహనదారులు ప్రశ్నించడం జరిగింది.

# మాధవ్ నగర్ కాలనీలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు

**- గోపాల్ ముదిరాజ్**

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మాధవ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్ నెంబర్ 7, ఎస్ ఎస్ ఎస్ రెసిడెన్సీ సహకారంతో సీతారాముల కంచు విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచు విగ్రహాలను కళ్యాణానికి విరాళంగా సంఘం అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్‌కు అందజేశారు. అలాగే సందడి ఎల్లారెడ్డి -- సురేఖ దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, బాషింగాలు సమర్పించగా, బి.ఏ. ప్రకాష్ రెడ్డి -- అనిత దంపతులు బంగారు పుస్తే మెట్టెలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. కంచు విగ్రహాలను ఈ కుమారస్వామి గుప్త -- నాగరాణి, పి. నరసింహారెడ్డి నమ్రత, బి. మాధవరెడ్డి ధనలక్ష్మి, గురు ప్రసాద్ విజయలక్ష్మి, ఎస్. ఎల్లారెడ్డి సురేఖ, వెంకటేశ్వరరావు వరలక్ష్మి, పి. శ్రీనివాసులు రాజ్యలక్ష్మి, బి. రవీందర్ రెడ్డి రజిత, కె. అశోక్ రెడ్డి స్వాతి, టి. జగన్మోహన్ రెడ్డి నీరజ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు బి.ఏ. ప్రకాశ్ రెడ్డి, ఉయ్యాల యాదయ్య గౌడ్, కొండ యాదగిరి, పల్లెల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ మాధవ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 27న జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కాలనీకి చెందిన ప్రతి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు.



# దేశ రాజకీయాల్లో సురవరం సుధాకర్ రెడ్డి ప్రత్యేకత వేరు

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ**
**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 25 (ప్రజాజ్యోతి)** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్ 3 భూ పోరాట కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి విచ్చేసి సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అర్పించారు. అనంతరం ఆందోజు రవీంద్ర చారీ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి నల్లగొండ జిల్లా పార్లమెంట్ సభ్యునిగా పని చేసే సమయంలో నల్లగొండ జిల్లా ప్రజలని పట్టి పిడిస్తున్న ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి ఎంతో కృషి చేశారాని,భూ స్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికి కూడా భూ స్వామ్య ఆధిపత్యనికి భావజాలనికి వ్యతిరేకంగా పోరాటం చేసారని భూమి లేని రైతులకి భూమీ కోసం ఇల్లు లేని వారికీ సొంత ఇంటి కొరకు అయన కృషి చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో రావి నారాయణ రెడ్డి పేరు మీద రెండు కాలనీలు ఏర్పడటంలో సురవరం సుధాకర్ రెడ్డి కృషి మరువలేనిదని ఈ ప్రాంత ప్రజలు ఆయనని చిరకాలం గుండెల్లో పెట్టుకోవాలని అన్నారు. అయన మొదటి వర్ధంతి లోపు హైదరాబాద్ లో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఆయనకి సమూచిత స్థానం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి పాలమూరు జిల్లాలో పుట్టినప్పటికి కూడా నల్లగొండ జిల్లా ప్రజలు ఆయనని కడుపులో పెట్టుకొని పార్లమెంట్ కి పంపించారని గుర్తు చేశారు. నల్లగొండ జిల్ల పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనేక సమస్యల పరిష్కారానికి అయన కృషి చేశారాని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో రాష్ట్రం లో ఇల్లు లేని నిరుపేదలకి,భుదాన భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి ప్రభుత్వం సొంత ఇల్లు నిర్మించి పట్టాలిచ్చేంత వరకు పోరాటం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి,పబ్బతి లక్ష్మణ్,అబ్దుల్లాపూర్ మెట్ మండల సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా,బిఓసి జిల్లా కార్యదర్శి ప్రసాద్,సైదులు ముదిరాజ్,మెట్టు మండల కార్యవర్గ సభ్యులు యేశాలి నర్సింహా,నవనీత సిపిఐ నాయకులు గణేష్,దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ 119వ డివిజన్ ఇంద్రారెడ్డి నగర్ లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం, ధ్వజస్తంభం, నవగ్రహాలు ప్రతిష్టాపన**
**-దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ 119వ డివిజన్ ఇంద్రారెడ్డి నగర్ లో శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం, ధ్వజస్తంభం, నవగ్రహాలు ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభం నిర్మాణానికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గారు స్వామివారిని దర్శించుకుని, శాస్త్రోక్తంగా జరిగిన విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజా అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆలయ కమిటీ సభ్యులు మరియు బండి గోపాల్ యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి మార్గం మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తుందని, ఇంద్రానగర్ దొడ్డిలో ఇంతటి అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. కాలనీ ప్రజలందరికీ ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా స్వామి వారు దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు గణేష్ గుప్త, బుక్క వేణుగోపాల్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,రాచమల్ల సిద్దేశ్వర్,నీరటీ రాజు, గుర్రం అనంతరెడ్డి, ఆయిల్ కుమార్, అజయ్, మురళి యాదవ్, చేవెళ్ల ప్రసాద్, రమేష్ యాదవ్, మేకల వెంకటేష్ , నాగేష్ యాదవ్ టిడిపి జంగయ్య, మాజీ కౌన్సిలర్లు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

# మచ్చబొల్లారం మాసంతోషి కాలనీలో రూ.20 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**- కాలనీ అభివృద్ధికి మరో అడుగు..**
**సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

**అల్వాల్ మార్చ్ 25 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం పరిధిలోని మాసంతోషికాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులకు నేడు శ్రీకారం చుట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతినడంతో, స్థానిక ఆర్వీఏ సభ్యుల వినతిపై ఈ పనులను ప్రారంభించినట్లు నాయకులు తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారి సహకారంతో కాలనీలో అవసరమైన పౌర సదుపాయాలు సమకూర్చినట్లు పేర్కొన్నారు. కాలనీలో ఐదు పార్కులు మరియు ఓపెన్ స్పేస్‌లు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అందులో ఒకటి కాలనీ పార్క్‌గా, మరొకటి జిమ్ పరికరాలతో, ఇంకొకటి వాకింగ్ ట్రాక్ మరియు కూర్చునే సౌకర్యాలతో, మరొది గార్డెనింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదనంగా, పిల్లల ఆట స్థలం, లైబ్రరీ, వాలీబాల్ కోర్ట్ వంటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేసి కాలనీ ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఏ సభ్యులు అధ్యక్షుడు ప్రసాద్, నవీన్ యాదవ్, ధర్మేష్, విజయ్ కుమార్, బాలాజీ, మొయినుద్దీన్, అశోక్ కుమార్, ప్రతాప్, ఉషారాణి, సునంద, అంతిమ, నందిని, డాలీ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నర్సింగ్, లడ్డా రెడ్డి, ఆనంద్, రమేష్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, రాజేందర్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, దేవ, సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, స్వామి, సురేందర్ తదితరులు హాజరయ్యారు. ఇక ఇదే రోజున, వీబీ సిటీ సమీపంలోని రైల్వే ఎంప్లాయీస్ కాలనీలో ఎల్‌ఏ-5 ఫిట్‌నెస్ జిమ్‌ను ప్రారంభించారు. జిమ్ యజమానులు శ్రీ లక్ష?



# మల్కాజ్‌గిరి రవాణా సమస్యలపై అసెంబ్లీలో చర్చలు -- కొత్త బస్సు మార్గాల ప్రతిపాదనలు

**పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆర్టీసీపై సమీక్ష, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం సమర్పణ**



**అల్వాల్ మార్చ్ 25 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్: తెలంగాణ శాసనసభ అసెంబ్లీ ప్రాంగణంలోని కమ్యూనిటీ హాల్--1లో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సేవలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల సౌకర్యార్థం రవాణా వ్యవస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, నియోజకవర్గ ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక ప్రతిపాదనలు మంత్రివర్యులకు వినతిపత్రం రూపంలో సమర్పించారు. మచ్చ బొల్లారం--చార్మినార్, మచ్చ బొల్లారం---ఈసీఐఎల్--మెహిదీపట్నం, నానక్‌రామ్‌గూడ (సుచిత్ర మార్గంగా), కౌకూర్--ఈసీఐఎల్, యాప్రాల్--అమ్మగుడా--భావన్స్ కాలేజ్, బాలాజీ నగర్--ఈసీఐఎల్ (యాప్రాల్ మార్గంగా) వంటి కొత్త బస్సు మార్గాల ప్రతిపాదనలు చేశారు. అలాగే వినాయక నగర్, మౌలాలి, గౌతమ్ నగర్ డివిజన్ల పరిధిలో సికింద్రాబాద్--కాకతీయ నగర్--ఈసీఐఎల్, ఆర్టీసీ కాలనీ--ఈసీఐఎల్, మహాత్మా గాంధీ నగర్--ఈసీఐఎల్, ఈసీఐఎల్--అఫ్జల్గంజ్, అయన్ నగర్--సికింద్రాబాద్ మార్గాల్లో కొత్త సేవలు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త బస్సు షెల్టర్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి

# ఉప్పల్ నియోజకవర్గంలో సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి** చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐ జి కాలనీ గురించి అసెంబ్లీలో బండారి లక్ష్మారెడ్డి కాలనీ సమస్యలపై ప్రస్తావించారు. 2009లో వై రాజశేఖర రెడ్డి పాలనలో ఇందిరా గృహకల్ప కాలనీ లో ప్రస్తుతం పైకప్పుల లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, స్లాబ్ పగుళ్లు వంటి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు జిహెచ్ఎంసి ఆర్ అండ్ బి వాటర్ వర్క్స్ శాఖలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం, సుమారు 5,000 మంది నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే కాలనీ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రక్తదానం చేసి సేవాభావం చాటుకున్న గణేష్

**-రక్తదానం ప్రతి ఒక్కరి బాధ్యత: బిర్ల గణేష్**



**చేవెళ్ల మార్చి 25(ప్రజా జ్యోతి):** అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఓ యువకుడు మానవత్వాన్ని చాటుకున్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి బిం రక్తం అవసరమని తెలిసిన వెంటనే బీర్ల గణేష్ స్పందించి ఆలస్యం చేయకుండా రక్తదానం చేశాడు. దీంతో బాధితుడి కుటుంబానికి పెద్ద ఊరట లభించింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. రక్తదానం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం అందరికీ దక్కుతుందని తెలిపారు. తాను ఇప్పటికే ఎనిమిదిసార్లు రక్తదానం చేసినట్లు పేర్కొంటూ ఆరోగ్యంగా ఉన్నవారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో యువకుడి సేవాభావాన్ని వైద్యులు అభినందించగా, స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణ చర్యలు:

**-కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, మార్చ్ 25 (ప్రజాజ్యోతి):** నేతాజీ నగర్ కాలనీలో దోమలు క్రిమి కీటకాల నివారణకై జిహెచ్ఎంసి సిబ్బంది, ఎంటమాలజీ సహకారంతో కాలనీలో చర్యలు చేపట్టడం జరిగింది. నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణ చర్యలు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ కాలనీలోని ప్రజ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కలిగించారు మన పరిసరాలు మన శుభ్రంగా ఉంచుకోవాలి మురుగునీరు కానీ చెత్త చెదారం ఎక్కడబడితే అక్కడ బయట పారేయకుండా చెత్త జిహెచ్ఎంసి చెత్తబండికే ఇవ్వాలని ప్రజలకు అవగాహన కలిగించారు. చెత్త మనం బయట ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా ప్రభలుతాయి. దోమ కాటు వల్ల మలేరియా డెంగు విష జ్వరాలు ప్రబలుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించినారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు నష్టం కలిగించే పెన్షన్ వ్యాలిడిషన్ చట్టాన్ని రద్దు చేయాలి

**-ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం శంషాబాద్ మండల అధ్యక్షుడు చెన్నయ్య**

**- కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ చట్టం 2025 వ్యతిరేకంగా ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన**



**రాజేంద్రనగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** పెన్షనర్లకు నష్టం కలిగించే పెన్షన్ వ్యాలిడిషన్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం శంషాబాద్ మండల అధ్యక్షుడు చెన్నయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం శంషాబాద్ మండల శాఖ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ చట్టం 2025 వ్యతిరేకంగా ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు బుధవారం దేశవ్యాప్తంగా బ్లాక్ డే గా పాటిస్తూ శంషాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన మరియు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలోవినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవాలిడేషన్ చట్టం 20 25ద్వారా 1982లో వై. వి. చంద్రచూడు ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం డి. ఎస్. నకార వేసిన కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు పొందుతున్న ప్రయోజనాలన్ని కూడా 1-1-2026 నుంచి జనవరి ఒకటి 2026 కంటే ముందు ఉద్యోగ విరమణ పొందిన వారిని, ఆ తర్వాత విరమణ పొందిన పెన్షనర్లను వేర్వేరుగా విభజించి వేతన సవరణ సంఘం సిఫారసుల ప్రయోజనాలు ఉంటాయని చెప్పడం అనేక అనుమానాలకు దారితీస్తుందన్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నరు. ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ అనంతరం పొందే పెన్షన్ వారి జీవిత భద్రతకు గౌరవానికి ఆధారంగా ఉంటుందని అన్నారు, ఇది కేవలం ఒక ఆర్థిక లావాదేవీ మాత్రమే కాదని ప్రభుత్వ సేవకు అంకితమైన జీవితానికి ప్రత్యేక గుర్తింపు అని ప్రెసిడెంట్ చెన్నయ్య అన్నారు, పెన్షన్ వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పుల వల్ల పెన్షన్ ఉద్యోగులలో గందరగోళాన్ని ఆందోళనను కలిగిస్తున్నాయని అన్నారు. ఈ చట్టం ద్వారా పెన్షనర్లను పాత కొత్తగా విభజించే అధికారం ప్రభుత్వానికి లభిస్తుంది అని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వచ్చి పే కమిషన్ ప్రయోజనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని దీని ప్రభావం సుమారు 65 లక్షల మంది పెన్షనర్ల పై పడుతుందని పేర్కొన్నారు. చట్టంలోని సవరణలను తక్షణమే రద్దుచేసి పెన్షనర్ల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నర్సింగ్ రావు, వైస్ ప్రెసిడెంట్ శంకర్ సింగ్, గౌస్, గ్యానేశ్వర్, పద్మ, యూసుఫ్, భారతీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగులు

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- పామెన వార్డులో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే**





**చేవెళ్ల, మార్చి 25 (ప్రజా జ్యోతి):** ఇల్లు లేని పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని సమర్థంగా అమలు చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన 8 వ వార్డులో లబ్ధిదారులు కావలి శేఖర్, తుమ్మలపల్లి రాచప్ప నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు భద్రత, గౌరవం, స్థిరత్వం కల్పిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రతతో పాటు భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, కృష్ణ నాయక్, శ్రీనివాస్ గౌడ్, పడాల ప్రభాకర్, మల్లేష్, రవీందర్ రెడ్డి, ఎర్ర గోపాల్ యాదవ్, పడాల రాములు, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, మార్చ్ 25 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ విభాగీ వీధి దీపాలను తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... నల్లగండ్ల హుడా కాలనీ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయం తో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను ) ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. నల్లగండ్ల హుడా కాలనీ లో కొత్త శోభ వచ్చినది అని, విధి దీపాల వెలుగులు, ప్రకాశవంతమైన కాంతులు కాలనీ లో విరాజిల్లుతూ కొత్త శోభను సంతరించుకుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా రాత్రి సమయంలో వాహన దారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, గచ్చిబౌలి డివిజన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశేక్తుల కృషి చేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం..

**- తలకొండపల్లి ఎంపీడీఓ కె. శ్రీకాంత్**



**తలకొండపల్లి మార్చ్25 (ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమైనదని తలకొండపల్లి ఎంపీడీఓ కె. శ్రీకాంత్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన ఇటీవల గెలుపొందిన నూతన సర్పంచులకు శాలువా పూలమాలలతో ఘన సన్మానాలు నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన డివిజనల్ ఇంజనీర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీరింగ్ ప్రణీత్‌లు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రణాళికలో భాగంగా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామీణ స్థాయిలో నీటి కొరత ఏర్పడకుండా మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు చేతిపంపుల, సింగిల్ త్రీ ఫేస్ పంప్ సెట్లు, పైపు లైన్ లీకేజ్ మరియు కొత్త గృహాలకు కనెక్షన్ వంటి వాటి విషయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సన్మాన కార్యక్రమానికి మండలంలోని 32గ్రామ గ్రామపంచాయతీలకు గాను 27గ్రామాలకు సంబంధించిన సర్పంచులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ...నూతన సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పనులను చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం, నీటి సమస్యలు, విధి దీపాల విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో పాటు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు ఎంపీఓ లక్పతి నాయక్, ఏఈ చక్రి, రాదకృష్ణ మరియు కార్యదర్శులు ఉన్నారు. హాజరైన సర్పంచ్‌లకు ఐడి కార్డులను ఎంపీడీవో చేతులు మీదుగా అందజేసినారు. సన్మానం పొందిన సర్పంచ్‌లలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ సర్పంచ్, గౌరవ అధ్యక్షులు మాకం వీరేశలింగం, జిల్లా సర్పంచ్ సంఘం నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇమ్మడి మహేష్, ఉపాధ్యక్షులు కొర్ర శిరీష కృష్ణ నాయక్, జినుకుంట్ల చంద్రశేఖర్, కడారి రామకృష్ణ యాదవ్, సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి సబావత్ రమేష్, కోశాధికారి గుల్ల సుధాకర్, కార్యవర్గ సభ్యులు వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, పసుల మల్లేష్, అవురు చింతల రమేష్, కేతావత్ కళ్యాణ్, బుజ్జరి పుష్పలత అంజిరెడ్డి, బైరపాక జంగమ్మ, పాత్లావత్ విజయ, సొల్లు రంగమ్మ, గుజ్జుల లక్ష్మమ్మ, మేరుగే భారతమ్మ, కానుగుల అనిత, దుర్గపురం అనిత, మూడవత్ సరోజ, పాత్లావత్ ధర్మ నాయక్, కేతవత్ శ్రీను, పాత్లావత్ శ్రీనివాస నాయక్, మూడవత్ దోళి ఉన్నారు. తదనంతరం సర్పంచ్‌లందరూ ఎంపీడీఓను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అనుమతి లేని మద్యం తెచ్చిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

**-రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ**
**- శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 నెలలో 103 అక్రమ మద్యం కేసులు**
**- 6,859 మద్యం బాటిల్లు, 44 బీర్ బాటిలను, రోడ్డు రూలర్ తో ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు**





**రాజేంద్రనగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** అనుమతి లేని మద్యం తెచ్చిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ హెచ్చరించారు. శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత 6 నెలల్లో 103 అక్రమ మద్యం కేసులు స్వాధీనం చేసుకున్న 6,859 మద్యం బాటిల్లు, 44 బీర్ బాటిలను బుధవారం శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు రూలర్ తో ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఆరు నెలల నుండి 103 అక్రమ మద్యం కేసులు నమోదు అయ్యాయి, శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎయిర్పోర్ట్ ఉండడంతో ఎక్కువగా పన్ను చెల్లించని మద్యం బాటిల్ గోవా, ఢిల్లీ నుండి మన తెలంగాణ రాష్ట్రానికి రావడం ప్రత్యేకంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్లో వివిధ కేసులు నమోదయ్యా అన్నారు. వారి నుండి 6,859 మద్యం బాటిళ్లు (3077 లీటర్లు) 44 బీర్లు (28.6 లీటర్లు) బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం పార్టీలో విలువ 60 లక్షలు ఉంటుందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిల్లను అందరి సమక్షంలో శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు రూలర్ తో చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చే పన్ను చెల్లించని, అనుమతి లేని మద్యం బాటిల్లను తీసుకురావద్దన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా మద్యం అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్డెంట్ కృష్ణప్రియ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ దేవేందర్ రావు, ఎస్సైలు, ఎక్సైజ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ దేవాలయ పునః నిర్మాణంకై భారీ విరాళం

**తలకొండపల్లి మార్చ్25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో కల్వకుర్తి వెళ్ళే ప్రదాన రహదారి పక్కన వెలసిన హనుమాన్ దేవాలయ పునఃనిర్మాణంకై గ్రామానికి చెందిన తొండలపల్లి శ్రీధర్ రెడ్డి తమ వంతుగా రూ. 1లక్ష 116రుపాయలను ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భారీ విరాళం అందజేసిన శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దాతలు అందరూ దేవాలయ నిర్మాణం కోసం ముందుకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేణు రెడ్డి, శెట్టి రాజశేఖర్, జోలం విజేందర్, ప్రశాంత్ రెడ్డి, మాధవాచారి, పాము మధుసూదన్ రెడ్డి, జోలం శీను, కొండల్, సైదులు, జోలం వెంకటయ్య, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరంగా మారినా సీఎంఆర్ఎఫ్

**- సీఎంఆర్ఎఫ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి.**

**తలకొండపల్లి మార్చ్25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోస్కె జంగయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రైవేటు ఆసుపత్రి బిల్లులతో గ్రామ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వివరించి సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయబడిన సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సోదరులు వెంకట్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారునికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్, తలకొండపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్



చెన్నకేశవులు, గ్రామ అధ్యక్షులు మిడత కృష్ణయ్య, నాయకులు చెన్నారెడ్డి, యువనాయకులు మిడత శేఖర్, కొట్ర చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# రేగడి ఘనాపూర్‌లో పంచాయతీరాజ్ అధికారి సందర్శన

**చేవెళ్ల, మార్చి 25 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని రేగడి ఘనాపూర్ గ్రామ పంచాయతీలో రంగారెడ్డి జిల్లా పంచాయతీరాజ్ అధికారి సురేష్‌మోహన్ పర్యటించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, నర్సరీలను ఆయన సందర్శించి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సదుపాయాల నిర్వహణ, పనుల పురోగతిపై అధికారులతో చర్చించి పలు అభివృద్ధి సూచనలు ఇచ్చారు. గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్దకు వెళ్లి నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి, ఉప సర్పంచ్ ఈదులపల్లి మహేశ్వరి రాములు, వార్డ్ మెంబర్ రాయికంటి పాండు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న టీమ్ ఫిర్యాదుతో సమస్యలకు పరిష్కారం చూపిన డీసీ చాముండేశ్వరి




**శేరిలింగంపల్లి, మార్చ్ 25 (ప్రజాజ్యోతి):** ఎల్లమ్మ బండ భారతి విద్యాలయ స్కూల్ వద్ద ఉన్న కమ్యూనిటీ హాలు కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి వారి సొంత రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు వేసుకొని సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని, యూపీహెచ్ సి సెంటర్ వద్ద పేరుకుపోయిన మట్టి వల్ల వచ్చే పేషెంట్లు మరియు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి ఛాముండేశ్వరి కి ఫిర్యాదు చేయగా. డిసి చాముండేశ్వరి వెంటనే చర్యలు చేపట్టి అధికారులను ఆదేశించి కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే యు పి హెచ్ సి వద్ద పేరుకుపోయి ఉన్న మట్టిని తొలగించడం జరిగింది. ప్రజావాణిలో కంప్లైంట్ ఇచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన కమ్యూనిటీ హాల్ యు పి హెచ్ సి వద్ద ఉన్న మట్టిని తొలగించినందున స్థానికులు డిసి చాముండేశ్వరి పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాలు ఎల్లమ్మబండ లో గల అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో అన్ని కాలనీల సభ్యులు డిసి చాముండేశ్వరి, రాజన్న టీమ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కృపా కాంప్లెక్స్‌లో విషాదం... మాతృమూర్తి మరణం పట్ల సంతాపం వెల్లువ



**అల్వాల్ మార్చ్ 25 (ప్రజా జ్యోతి)** అల్వాల్ లోని కృపా కాంప్లెక్స్ లో నివాసి శ్రీ ఆనంద్ గారి మాతృమూర్తి మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర మాజీ ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నందికంటి శ్రీధర్ గారు అక్కడికి చేరుకుని మృతురాలి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృతురాలు ఎంతో సద్గుణసంపన్నురాలు, కుటుంబానికి ఆధ్యాత్మిక బలం గా నిలిచిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె మరణం కుటుంబానికి తీరని లోటని అన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. అనంతరం శ్రీ ఆనంద్ గారిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతురాలికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# అజీజ్ నగర్ 8వ వార్డ్‌లో అభివృద్ధి పనులు జోరుగా

## కౌన్సిలర్ మంచె శంకరయ్య ఆధ్వర్యంలో పనులు

## ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన



**మొయినాబాద్ : మార్చ్ 25 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ 8వ వార్డ్‌లో కౌన్సిలర్ మంచె శంకరయ్య ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నారు. వార్డ్‌లో రహదారుల మరమ్మత్తులు, కాల్వల శుభ్రపరిచే పనులు, వీధి దీపాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మంచె శంకరయ్య మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం తన బాధ్యత అని తెలిపారు. ప్రతి కాలనీ అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ పనులపై సంతోషం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌ను మంచె శంకరయ్య అభినందిస్తున్నారు.

# చలివేంద్రం వద్ద ప్రజలకు మజ్జిగ పంపిణీ



**తలకొండపల్లి మార్చ్25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో బిజెపి నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద అంతారం గ్రామ మాజీ సర్పంచ్ తిరుమణి సత్యనారాయణ గౌడ్ బుధవారం వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు మజ్జిగ పంపిణి చేసారు. వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఎర్పాటు చేసిన రాఘవేందర్ గౌడ్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శివ,విజయ్ కుమార్,సంపత్ కుమార్,చంద్ర శేఖర్,కుమార్,విజయ్ యాదవ్,లింగమయ్య,రవి,రాము,రాజు,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టుఇప్పలపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం



**తలకొండపల్లి మార్చ్25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బుధవారం గ్రామపంచాయతీ బృందం అధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద శాలువా పూలమాలలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత,కొండమోని రాజశేఖర్,గాదే రేణు రెడ్డి,దుబ్బ మల్లేష్,జోల మంజుల,కోల శ్రీను,ఆసియా బేగం,ఎంగి వెంకటమ్మ,మొకురాల అశోక్ గౌడ్,విజయ్,రాజు గ్రామ రెవెన్యూ అధికారి,కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత రెడ్ల సంక్షేమ సంఘం శ్రీశైలం సమావేశం -- కీలక నిర్ణయాలు





**కుత్బుల్లాపూర్ మార్చ్ 25(ప్రజా జ్యోతి )** అఖిలభారత రెడ్ల సంక్షేమ సంఘం తెలంగాణ రీజియన్‌కు సంబంధించిన ముఖ్య సమావేశం ప్రస్తుత ప్రధాన కార్యదర్శి తోడేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని పింది పుల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 29న తిరుపతిలో జరగనున్న కార్యవర్గ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రీజియన్ తరఫున పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కోశాధికారిగా సామ మోహన్ రెడ్డిని, సహ అధ్యక్షునిగా కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోడేటి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు జంగం శ్రీనివాస్ రెడ్డి, అలియాబాద్ రెడ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నానవాలా రామ్ రెడ్డి, కమిటీ సభ్యులు రామిడి రామ్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ రెడ్ల సంఘం అధ్యక్షుడు భుజంగ రెడ్డి, సింగిరెడ్డి బూసి రెడ్డి, జంగం అర్జున్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, జిట్టా సురేందర్ రెడ్డి, బొబ్బిలి దామోదర్ రెడ్డి, పొన్నాల గోపాల్ రెడ్డి, దొంతుల సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బద్దం సమరసింహారెడ్డి దాతలు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ప్రధాన కార్యదర్శి తోడేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

# శంషాబాద్ మండలం పిల్లోని గూడ గ్రామంలో ఉద్రిక్తత

- భూ వివాదంలో ఇరు వర్గాల ఘర్షణ
- నా పట్టా భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- ఎలాంటి డాక్యుమెంట్ లేకుండా తన 20 గుంటల భూమి కబ్జా
- ఎడి సర్వే చేస్తుంటే అధికారులను బెదిరించి సర్వే అడ్డుకుంటున్నారు
- అడిగితే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతానంటూ బెదిరింపులు
- భూ యజమాని కట్కూరి సుభాష్ గౌడ్



**రాజేంద్రనగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** నా పట్టా భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భూ యజమాని కట్కూరి సుభాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఓ భూ వివాదంలో ఇరువురుగాలు ఘర్షణకు దిగాయి. కోర్టు ఆదేశాలతో భూమి సర్వే చేయడానికి అధికారులను భూమి యజమాని కట్కూరి సుభాష్ గౌడ్ తీసుకువస్తే మరో వర్గం సర్వేను అడ్డుకుంటూ బూతులు తిడుతూ ఘర్షణకు దిగారు. దీంతో పరిస్థితి ఉద్భృతంగా మారింది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో సర్వే ప్రశాంతంగా ముగిసింది. భూ యజమాని కట్కూరి సుభాష్ గౌడ్ మాట్లాడుతూ తాను మూడు సంవత్సరాల క్రితం రామచంద్రారెడ్డి అనే వ్యక్తి వద్ద శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 447/2 లో 20 గుంటల పట్టా భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. భూమిని సర్వే చేసి స్వాధీనం చేసుకుందామని వెళితే ఆ 20 గుంటల భూమిని ఎలాంటి డాక్యుమెంట్ లేకుండా రవి నాయక్ అనే వ్యక్తి కబ్జా చేశాడని తెలిసింది. అప్పటినుండి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కోర్టులో కూడా కేసు వేయడం జరిగిందన్నారు భూమి వద్దకు వెళితే ఎస్సీ ఎస్టీ కేసు పెడతానంటూ బెదిరింపులకు దిగుతున్నాడని, దాన్ని దృష్టిలో ఉంచుకొని కోర్టు ఆదేశాలతో సర్వే చేయడానికి బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వచ్చి సర్వే చేయడానికి వస్తే అప్పటికే కబ్జాలో ఉన్న రవి నాయక్ అనే వ్యక్తి అత అనుచరులతో సర్వేను అడ్డుకున్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి పంచుల సమక్షంలో సర్వేను నిర్వహించి, హద్దురాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి డాక్యుమెంట్ లేకుండా మేము డబ్బులు పెట్టి కొన్న భూమిని కబ్జా చేసి మాపైనే దౌర్జన్యం చేస్తూ కేసులు పెడతానట్టు బెదిరిస్తున్నాడని, అతనిపై ఇప్పటికే అనేక కేసులు ఉన్నాయన్నారు. అతనిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.



# ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



**జవహర్ నగర్ మార్చి 25 (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి జవహర్ నగర్ మోహన్ రావు కాలనీలోజవహర్ నగర్ డివిజన్లోని మోహన్ రావు కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మించి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ప్రతిష్ట, శ్రీ వినాయక, నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాప మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల నుండి హోమాలు యజ్ఞాలు నిర్వహించారు. వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో మండప అర్చనములు విశేష హోమములు మొదలగు షోడచఉపచార పూజలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చాలా ఉత్సాహంగా పాల్గొని ప్రతిష్టకార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం అన్న ప్రసాదా వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ జవహర్ నగర్ లోని ప్రజలందరికీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## పాలకుల వివక్షకు వ్యతిరేకంగా...

# కదంతొక్కిన కలం కార్మికులు

**ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి**

**-జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్**

**-విజయవంతంగా ఛలో హైదరాబాద్**

**-వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



**కుత్బుల్లాపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి )** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, హెల్త్ కార్డులు సైతంఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళు ్లగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో– కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో– కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# అపిటోరియా ఫార్మాలో భద్రతా ప్రమాణాలు సంతృప్తికరం

**-సంగారెడ్డి జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్**

**-అపిటోరియా ఫార్మాలో ఘనంగా 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలు**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 25(ప్రజా జ్యోతి)**ఐడీఏ పాశమైలారంలోని అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ (యూనిట్–5)లో 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం (మార్చి 24, 2026) నాడు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రతా ప్రమాణాల విషయంలో అపిటోరియా యాజమాన్యం తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ఏదైనా పని గురించి సరైన అవగాహన లేనప్పుడు సొంత నిర్ణయాలు తీసుకోవద్దు. అర్థం కాని పనిని వెంటనే సూపర్వైజర్ను అడిగి తెలుసుకోవాలి. అవగాహన లేని పనులకు దూరంగా ఉండటమే ప్రాణ రక్షణకు మార్గం" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైట్ హెడ్ (వైస్ ప్రెసిడెంట్ – ఆపరేషన్స్) శ్రీ నాగ శేషయ్య, కార్పొరేట్ ఈహెచ్ఎస్ (ఈ హెచ్ ఎస్) హెడ్ (సీనియర్ వైస్ ప్రెసిడెంట్) శ్రీ తపస్ సాహా, క్లస్టర్ ఈహెచ్ఎస్ హెడ్ (జనరల్ మేనేజర్) శ్రీ అమర్ కుదాలే మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ భద్రతా పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో కంపెనీ ఉద్యోగులు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాశాఖలో భారీ ఖాళీలు... తక్షణ భర్తీకి డిమాండ్

**కాప్రా, మార్చి 25 (ప్రజాజ్యోతి):** విద్యాశాఖలో ఖాళీగా ఉన్న డీఈవో, డిప్యూటీ ఈవో మరియు ఎంఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేసి, అర్హత గల అధికారులకు పదోన్నతులు కల్పించాలని పిఆర్టియు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా పదోన్నతులు లేకపోవడంతో విద్యాశాఖ దాదాపు రెగ్యులర్ అధికారులే లేని శాఖగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం విద్యాశాఖలో 3 మంది అడిషనల్ కలెక్టర్లు, 3 మంది సీఈవోలు, ఒక డీఐఈఓ, ఒక పరిశ్రమల శాఖ అధికారి డీఈవోలుగా పనిచేస్తున్నారని తెలిపారు. మొత్తం 35 డీఈవో పోస్టుల్లో కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ డీఈవోలు ఉన్నారని, 31 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే డిప్యూటీ ఈవో పోస్టులు మొత్తం 62 ఉండగా, ప్రస్తుతం నలుగురు మాత్రమే పనిచేస్తుండగా, 58 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా 630 ఎంఈఓ పోస్టుల్లో కేవలం 14 మంది మాత్రమే రెగ్యులర్గా పనిచేస్తుండగా, దాదాపు 616 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. విద్యాశాఖలో ఇంత భారీ స్థాయిలో ఖాళీలు ఉండడం అత్యంత ఆందోళనకర విషయమని అన్నారు. ఈ పరిస్థితులు విద్యా పరిపాలనపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఖాళీలను తక్షణమే భర్తీ చేసి, అర్హత కలిగిన అధికారులకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.



# శ్రీ రాములగుట్టలో అంకురార్పణ

**-లక్ష్మాపూర్ లో అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ రాములగుట్ట వార్షికోత్సవం**

**-ఐదు రోజుల పాటు స్వామివారికి సేవలు వైదిక పూజలు**



**శామీర్ పేట్, మార్చి 25,(ప్రజాజ్యోతి)** శ్రీరామ నవమిని పురస్కరించుకొని లక్ష్మాపూర్ శ్రీ రాములగుట్ట దేవస్థానంలో బుధవారం అంకురార్పణ జరిగింది. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ పరిధిలోని శ్రీ రాములగుట్ట దేవస్థానంలో ఐదు రోజుల పాటు జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆలయ దేవస్థానం కమిటీ అధ్వర్యంలో వేద పండితులతో సుప్రభాత సేవ, మంగళవాయిద్యం గోష్టి, వేదపారాయణం నిత్యర్చన, శ్రీరామ కాశి విశ్వనాధ స్వామి కీ రుద్రాభిషేకం, మహాగణపతి పూజ, విశ్వక్సెన్ పూజ, పుణ్యాహావచనం, పంచగవ్యం, రక్షాబంధన ధారణ ఋత్విగవరణ, ద్వాజరోహణ, గోపుజా, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, వేదిక ఆరాధన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, తీర్థప్రసాద వినియోగం, ప్రదోశకాలపూజ, నామ సంకీర్తన, తీర్ద ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ చిత్తయ్య గౌడ్, వైస్ చైర్మన్ సత్యనారాయణ,లక్ష్మాపూర్ పెద్దలు చిన్నలచ్చ శ్రీనివాస్ గౌడ్,బండి జగన్నాధం, క్యాతం మధుక్రిష్ణ, కటికెల గోపి, బండి రవీందర్, తోట పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ఆలయాల కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికలను స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 25(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో శ్రీరామనవమి సందర్భంగా నియోజకవర్గంలోని రామాలయాలు మరియు హనుమాన్ ఆలయాలలో నిర్వహించే సీతారాముల కళ్యాణం మరియు శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు... ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనిక్ మోడల్ స్కూల్ వారి వార్షిక వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 25(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ డివిజన్ లో సాయంత్రం యూనిక్ మోడల్ స్కూల్ వారి వార్షిక వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భవిష్యత్తుకు బాటలు వేయగలిగే విద్యను అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, వార్డు ప్రెసిడెంట్ నర్సంగ్ గౌడ్, నాయకులు భిక్షపతి మరియు తల్లితండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు

**- ఎం.ఎం. పహాడీలోని డెక్కన్ ట్రేడర్స్ నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేస్తున్న గోడౌన్లపై ఆకస్మిక దాడులు**
**- ముగ్గురు నిందితులు అరెస్టు**
**- 70 క్వింటాళ్లు అల్లం వెల్లుల్లి పేస్ట్, 1 బాక్సింథటిక్ ఫుడ్ కలర్ ప్యాకెట్లు సీజ్**

**రాజేంద్రనగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** నిబంధనలకు విరుద్ధంగా, అపరిశుభ్ర వాతావరణంలో రసాయనాలను ఉపయోగిస్తూ కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. బుధవారం



హైదరాబాద్ సిటీ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బృందం, ఫుడ్ అడల్టరేషన్ (ఆహార కల్తీ నియంత్రణ) విభాగం అధికారులతో కలిసి అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.ఎం. పహాడీలోని "డెక్కన్ ట్రేడర్స్" గోడౌన్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేస్తున్న సోహైల్ చరానియా (38), రహీమ్ చరానియా (36), అమిత్ చరానియా (35) లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ముగ్గురు కలిసి ఎం.ఎం. పహాడీలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో గోడౌన్లను నడుపుతున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేందుకు శాంటిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సింథటిక్ ఫుడ్ కలర్, వెల్లుల్లి పొట్టును కలిపి నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేస్తున్నారు. పేస్ట్ తయారీని అత్యంత అపరిశుభ్రంగా, ఈగలు, దుమ్ము ధూళి మధ్య చేస్తున్నారు. తయారు చేసిన ప్రమాదకరమైన పేస్టు ప్లాస్టిక్ డబ్బాల్లో నింపి, నగరంలోని హోల్‌సేల్ కిరాణా దుకాణాలకు, క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిందితుల నుంచి 70 క్వింటాళ్లు అల్లం వెల్లుల్లి పేస్ట్, 1 బాక్సింథటిక్ ఫుడ్ కలర్ ప్యాకెట్లు, శాంటిక్ యాసిడ్ టిన్ (40 లీటర్లు), ఆదిత్య బిర్లా కెమికల్స్ బాక్సును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులు జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ సి హెచ్. యదేందర్, సిబ్బంది అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించారు. అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమీకృత రవాణా వ్యవస్థపై ఎమ్మెల్యేలతో మంత్రి సమావేశ





**బోయిన్ పల్లి , మార్చి 25.(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ మహానగరంలో మెట్రో రైలు, ఎంఎంటీఎస్, ఆర్టీసీ బస్సు సేవలను అనుసంధానిస్తూ సమీకృత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో బుధవారం అసెంబ్లీ కమిటీ హాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గారు నగరంలోని ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించేందుకు పలు ముఖ్యమైన ప్రతిపాదనలు సమర్పించారు. నగరంలో ప్రయాణ సౌలభ్యం మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

# రేడియల్ రింగ్ రోడ్డు పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**-ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగానే చూస్తాం**
**-రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి**
**-రేడియల్ రింగ్ రోడ్ భూసేకరణ సందర్భంగా శంషాబాద్ మండలం రామంజపూర్, మల్కారం, కాచారంలో గ్రామసభలు**
**-గ్రామసభలలో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి, శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**



**రాజేంద్రనగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** రేడియల్ రింగ్ రోడ్డు పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్వాల్ కూడ నుండి కొడంగల్ వరకు ఏర్పాటు చేసే రేడియల్ రింగురోడ్ పనులకు సంబంధించి భూ సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని రామంజాపూర్, మల్కారం, కాచారం గ్రామాలలో శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలకు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రేడియల్ రింగ్ రోడ్డు వెళ్లే ప్రాంతంలో రైతులకు సంబంధించిన భూములు ప్లాట్లు కోల్పోయే వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయాన్ని సకాలంలో అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. రైతులు గ్రామ పెద్దలు లేవనెత్తిన అంశాలను పై అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోదని, సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా న్యాయమే జరుగుతుందన్నారు. అభివృద్ధిలో భాగమే రోడ్ల ఏర్పాటు అన్నారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, మహిపాల్ రెడ్డి, సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు"

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**కూకట్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్నపల్లి తండా ఇండస్ట్రీ ఏరియా" రెడీమిక్స్ కంపెనీ"లో అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఏమి కారణం లేకుండా అజిత్ కుమార్ సింగ్ ని, డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ సెక్యూరిటీ వర్కర్ అజిత్ కుమార్ సింగ్ కి సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల "పిఐపిఎల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వాళ్ళు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేసుకుంటూ అజిత్ కుమార్ సింగ్ ని. అజిత్ కుమార్ సింగ్ రెడీ మిక్స్ సెక్యూరిటీ వర్కర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ అజిత్ కుమార్ సింగ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి



హుటాహుటిన, "శేర్లింగంపల్లి గోపన్నపల్లి తాండ రెడీమిక్స్ కంపెనీ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ వర్కర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, అజిత్ కుమార్ సింగ్ కి మొత్తం సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల రూపాయలు పట్టించుకోలేదు. అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు ఉల్లంఘనలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తప్పవు





**కూకట్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన వేసవి సెలవుల సమయంలో కళాశాలలు ఏ విధమైన రెగ్యులర్ క్లాసులు, ప్రత్యేక కోచింగ్ లేదా రెండవ సంవత్సరం బ్రిడ్జ్ కోర్సులు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ ఎన్ఎస్యుఐ తరఫున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి వినతిపత్రం సమర్పిస్తూ, ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న కళాశాలలపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎంసెట్ కోచింగ్ పేరుతో, రాబోయే విద్యా సంవత్సరానికి సిద్ధం చేస్తున్నామనే నెపంతో, కొన్ని కళాశాలలు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో పాటు అవుట్‌గోయింగ్ విద్యార్థులను కూడా అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధం, చట్ట ఉల్లంఘన. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎన్ ఎస్ యు ఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని అన్ని కళాశాలలకు గట్టిగా హెచ్చరిస్తున్నామని, వెంటనే స్పెషల్ క్లాసులను నిలిపివేయాలి. లేనిపక్షంలో, సంబంధిత కళాశాలలపై ఇంటర్మీడియట్ బోర్డు, తెలంగాణ ప్రభుత్వ చట్టాల ప్రకారం కఠిన చర్యలు, లైసెన్స్ రద్దు సహా, తీసుకునేలా మేము పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

# 'మిషన్ ఎయిడ్స్ సురక్ష' కింద తెలంగాణలోని ప్రాధాన్య జిల్లాలపై న్యాకో ప్రత్యేక దృష్టి

- హైదరాబాద్‌లో న్యాకో ఆధ్వర్యంలో 'సురక్ష సంకల్ప్ కార్యశాల'
- తెలంగాణలోని 19 ప్రాధాన్య జిల్లాల నుంచి హాజరైన అధికారులు







**25 మార్చి 2026, హైదరాబాద్** కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ(న్యాకో) 25 మార్చి 2026న హైదరాబాద్‌లో 'సురక్ష సంకల్ప్ కార్యశాల'ను నిర్వహించింది. జాతీయ కార్యక్రమమైన 'మిషన్ ఎయిడ్స్ సురక్ష' కింద జిల్లా స్థాయిలో హెచ్ఐవీ నివారణ చర్యలను బలోపేతం చేయడానికి ఈ కార్యశాల ఏర్పాటుచేసింది. ఎయిడ్స్ నివారణకు సంబంధించి రాష్ట్రంలోని ప్రాధాన్యత కలిగిన జిల్లాల్లో లక్షిత కార్యక్రమాలను వేగవంతం చేయడానికి ఈ కార్యశాల జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను ఒకచోటకు చేర్చింది. ఈ వర్క్‌షాప్‌కు న్యాకో డైరెక్టర్ జనరల్, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ రాకేష్ గుప్తా అధ్యక్షత వహించారు. తెలంగాణ నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ(టీఎస్ఏసీఎస్) ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ గుప్తా మాట్లాడుతూ.. "భారతదేశ హెచ్ఐవీ నివారణ చర్యలకు ప్రాధాన్య జిల్లాలు కేంద్రబిందువుగా ఉన్నాయి. హెచ్ఐవీ నివారణ దిశగా ఫలితాలను మెరుగుపరచడానికి, జాతీయ లక్ష్యాల దిశగా పురోగతిని వేగవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో కేంద్రీకృత, డేటా–ఆధారిత కార్యక్రమాలు కీలకం" అని పేర్కొన్నారు. మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా స్థాయిలో ప్రణాళిక, పర్యవేక్షణ, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయాల్సిన అవసరముందని ఆయన అన్నారు. తెలంగాణలోని వయోజనుల్లో హెచ్ఐవీ ప్రాబల్యం 0.41% ఉండటం, రాష్ట్రంలో సుమారు 1,56,961 మంది హెచ్ఐవీతో జీవిస్తున్న నేపథ్యంలో జాతీయ హెచ్ఐవీ నివారణలో తెలంగాణ కీలకమైన రాష్ట్రంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో విస్తృతంగా మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమ అమలు, పర్యవేక్షణ కోసం 19 జిల్లాలను ప్రాధాన్యత కలిగిన జిల్లాలుగా గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ ప్రోగ్రామ్ అధికారులు, అదనపు జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యారోగ్య అధికారులు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారులు ఈ కార్యశాలలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రాధాన్య జిల్లాలుగా గుర్తించిన హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, కరీంనగర్, నల్గొండ, సిద్ధిపేట, మెదక్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, సూర్యాపేట, పెద్దపల్లి, జనగాం, వికారాబాద్, కామారెడ్డి, హన్మకొండ, సంగారెడ్డి, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ కార్యశాల సందర్భంగా జిల్లా బృందాలు మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమ పురోగతిపై నివేదికన సమర్పించాయి. కార్యాచరణ, క్షేత్రస్థాయి సవాళ్లను చర్చించాయి. జిల్లావారీగా డేటా–ఆధారిత కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడానికి నిర్మాణాత్మక చర్చలు జరిపాయి. హెచ్ఐవీ నివారణ వ్యూహాలను బలోపేతం చేయడం, నిర్ధారణ పరీక్ష సేవలను విస్తరించడం, యాంటీరెట్రోవైరల్ థెరపీ(ఏఆర్‌టీ) అనుసంధానం, చికిత్స కొనసాగింపును మెరుగుపరచడం, వైరల్ లోడ్ అణచివేతను పెంచడం, ముప్పు అధికంగా ఉన్న జనాభాలో లక్షిత కార్యక్రమాలను పెంచడంపై ప్రధాన దృష్టితో ఈ చర్చలు జరిగాయి. ఈ వేదిక జాతీయ, రాష్ట్ర, జిల్లా భాగస్వాముల మధ్య సహకారానికి, సమస్యల పరిష్కారానికి, అనుభవాలను పంచుకోవడానికి, సమన్వయానికి వీలు కల్పించింది, తద్వారా మరింత సమన్వయంతో కూడిన హెచ్ఐవీ నివారణ చర్యలకు దోహదపడనుంది.

# మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరాగాంధీ సొసైటీలోని నకిలీ కేకుల కంపెనీపై పోలీసులు దాడులు

- ముగ్గురు నిందితులు అఫ్రిది అన్సారి, యాసిన్, ఖత్రేషన్ అరెస్ట్
- నిందితుల నుండి 150 కేజీల కేకులు, 20 కేజీల బేకింగ్ పౌడర్, 120 కేజీల డాల్డా, కుళ్లిపోయిన 330 గుడ్లు, 25 కేజీల మిల్క్ పౌడర్ స్వాధీనం



**రాజేంద్రనగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** నకిలీ డోనట్ బన్నులు, కేకులు తయారు చేస్తున్న కంపెనీపై పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, 150 కిలోల కేకులు స్వాధీనం చేసుకున్న ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా గాంధీ సొసైటీలో చోటుచేసుకుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీలోని ప్లాట్ నెంబర్ 646 లో మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా కల్తీ డోనట్ బన్నులు, కేకులు తయారు చేస్తున్నారు. పక్క సమాచారంతో బుధవారం మైలార్దేవుపల్లి ఎస్సై విశ్వనాథ్ రెడ్డి పరిశ్రమపై దాడులు చేపట్టి నకిలీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. కూళ్లిపోయిన కోడిగుడ్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి దానిలో కెమికల్ పౌడర్లు కలిపి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా అపరిశుభ్రమైన ప్రదేశంలో పిల్లలు తినే కేకులను తయారు చేస్తున్నారు. గత కొంతకాలంగా ఈ నకిలీ దందా కొనసాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా కల్తీ హానికరమైన పదార్థాలు తయారు చేస్తున్న అఫ్రిది అన్సారి, యాసిన్, ఖత్రేషన్ లను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. నిందితుల నుంచి 150 కేజీల డోనట్ కేక్స్, 20 కేజీల బేకింగ్ పౌడర్, 120 కేజీల డాల్డా, కుళ్లిపోయిన 330 గుడ్లు, 25 కేజీల మిల్క్ పౌడర్, సింథటిక్ కలర్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.



# ప్రజలకు సేవలు చేయడమే తన లక్ష్యం

---సామాజిక వేత్త కందకట్ల సిద్ధూరెడ్డి

శంషాబాద్ లో ఉచిత మజ్జిగ కేంద్రం ప్రారంభించిన సిద్దు రెడ్డి

ప్రతిరోజు 10 వేల మందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ





**రాజేంద్రనగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** పెదలకు సేవ చెయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని సామాజికవేత్త కందకట్ల సిద్ధూ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ ఎయిర్పోర్ట్ ప్రధాన రహదారిలో సమీపంలో తన తల్లి, చిన్ననాటి స్నేహితుడు దివ్యాంగుడైన నాగరాజుతో కలిసి ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని కందకట్ల సిద్దురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి ఎండలు తీవ్రంగా ప్రారంభమైన నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నానని తెలిపారు. ప్రతిరోజు సుమారు 10 వేల మందికి మజ్జిగ పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అవసరమైతే మరింత మందికి కూడా అందజేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. వేసవికాలంలో చల్లని మజ్జిగ అందించడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గత ఐదేళ్లుగా ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా నాణ్యమైన, రుచికరమైన మజ్జిగను అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, రోజువారీ కూలీలు, పోలీసులు సహా అందరూ ఈ ఉచిత సేవను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంపై సినీ నటుడు ఇంద్రసేన, కళ్యాణ్, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ కొరత వదంతులు నమ్మొద్దు

- వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 25(ప్రజా జ్యోతి):** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద గుంపులు కట్టవద్దని సూచించారు. ఇలాంటి వదంతులు ట్రాఫిక్ సమస్యలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇంధన కొరతపై అసత్య ప్రచారం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అవసరమైన మేరకే ఇంధనం కొనుగోలు చేయాలని, అక్రమంగా నిల్వలు చేయవద్దని కోరారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, అందరూ సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# నాపరాధిలారీల ఓవర్ లోడ్ తో అధ్వానంగా మారుతున్న రోడ్లు

### - పట్టించుకోని అధికారులు

**బషీరాబాద్ మార్చి 25 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో నాపరాధి లారీలో



ఓవర్లోడ్ కారణంగా రహదారులు అద్వానంగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అధిక బరువుతో నడిచే లారీల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయి గుంతలు ఏర్పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా బషీరాబాద్ మండల పరిధిలో జీవన్గి, క్యాద్గిర, ఎక్మాయి,కొర్విచెడ్ రహదారుల పరిస్థితి రోజురోజుకి క్షీణిస్తుండగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది, రోడ్లు పాడైపోవడంతో వాహనదారులకు ప్రమాదాలకు గురయ్యే అవకాశం పెరుగుతున్నాయి, నా పరాయి ఓవర్ లోడుతో వెళ్తున్న లారీలు మార్గమధ్యంలోని అక్కడక్కడ టైర్లు పలిగిపోవడం, ఇరుసులు విరిగిపోవడంతో మార్గమధ్యంలో లారీలు నిలిచిపోయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఇలాంటి సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని మండల స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవర్ లోడ్ లారీలపై చర్యలు తీసుకొని రహదారులను రక్షించాలని వారు కోరుతున్నారు.

# జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీ సమీక్ష



**వికారాబాద్ ప్రతినిధి మార్చి 25(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతలు, పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణపై ఆమె అధికారులతో చర్చించారు. ముఖ్యంగా దొంగతనాల నియంత్రణ, కేసుల త్వరితగతిన ఛేదన, రికవరీ శాతం పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి, ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. మహిళలు, బాలల భద్రతకు సంబంధించిన ఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులను వేగంగా దర్యాప్తు చేయాలని చెప్పారు. అలాగే మిస్సింగ్ కేసులను సవాలుగా తీసుకుని త్వరగా పరిష్కరించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని తెలిపారు. సీసీటీవీ వినియోగాన్ని పెంచి, నేరాల నియంత్రణలో సాంకేతికతను సమర్థంగా ఉపయోగించాలన్నారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యం అవుతూ, 'అరైవ్--అలైవ్' వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో నీటి సమస్య తీర్చిన గ్రామ సర్పంచ్ హుస్సేన్

### సర్పంచ్ ను అభినందించిన గ్రామస్తులు



**మోమిన్ పేట్. మార్చి 25 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలంలోని జిన్నారం గ్రామ సర్పంచ్ తన సొంత డబ్బులతో బోర్ మోటార్ వేయించి నీటి సమస్యను తీర్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్పంచ్ సొంత నిధులతో ఐదో వార్డు ఎస్సీ కాలనీలో నీటి సమస్య తెలుసుకొని నూతన బోరు వేపించి గ్రామ ప్రజల నీటి సమస్య కొరతను తీర్చిన సర్పంచును అభినందించారు .కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంపూర్ణ మరియు నర్సింలు రమేష్ శ్రీనివాస్ అనిల్ శివ జాకీర్ కృష్ణ వెంకటేశం అమీర్ యాదయ్య పాల్గొనడం జరిగింది.

# 99 రోజుల కార్యాచరణకు కట్టుదిట్టమైన ప్రణాళికలు

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 25(ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2 నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయం, సన్న బియ్యం బోనస్, రైతు భరోసా, రైతు భీమా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను పూర్తి స్థాయిలో సేకరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు నిర్వహించి గర్భిణీలు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వాసు చంద్ర, డీఆర్డీవో శ్రీనివాస్, సీపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలి

### -మన ఊరు - మన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు
### -సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**తాండూరు మార్చ్ 25 ప్రజా జ్యోతి :-** గ్రామాన్ని అభివృద్ధి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో అందరి సహకారం అవసరమని అల్లాపూర్ గ్రామ సర్పంచ్ వడ్డె చెన్నప్ప సూచించారు. బుధవారం రోజు గ్రామంలోని ఐదవ వార్డులో చేపట్టే సిసి రోడ్డు పనులను స్థానిక గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయడంలో ప్రజలందరి సహకారం కూడా అవసరమని సూచించారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామములోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేయడంతో పాటు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. గ్రామానికి చెందిన సైదప్ప ఇంటి వద్ద నుంచి సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ప్రారంభించడంతోపాటు ఎక్కడ ఏ అభివృద్ధి పనులు చేయాలన్న కూడ ముందుగానే గుర్తిస్తామని చెప్పారు. ఎవరు ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తనకు గ్రామ ప్రజలందరూ కూడా సమానులేనని చెప్పారు. గ్రామంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయడం కోసం తనకు ప్రత్యేక ప్రణాళిక ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు ఉన్నారు.

# కొత్తపల్లిలో 5.వ రాత్రి ముగిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకం

### - అంతరించిపోతున్న వీధి నాటక కళాబృందలు
### - వివిధ వీధి నాటక కళాబృందాల భాస్కర్ పంతులు
### - శ్రీ రేణుక ఎల్లమ్మ కు జమదగ్నితో కళ్యాణం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 25** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకంలో భాగంగా ఐదు రోజులుగా భాస్కర్ పంతులు కొత్తపల్లి పంతులు చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకం గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కొత్తపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు ఎడ్ల మాన్యం శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకానికి మేమున్నాము అంటూ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య,కర్నే రాజేందర్ శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటక భజన భక్తులకు శాలువలతో సన్మానించి వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కొత్తపల్లి గ్రామంలో గత 20 ఏళ్ల తర్వాత శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకం గ్రామస్తులకు మెప్పించే విధంగా శ్రీ రేణుక ఎల్లమ్మ విధి నాటక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింహులు ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,గత మూడు నెలలుగా ప్రత్యేక భక్తి శ్రద్ధలతో వీధి నాటక భజన భక్తులకు శాలువాలతో సన్మానించి వారికి అన్ని సహాయ సహకారాలతో ముందుండి ఎన్ని రకాల సహాయ సహకారాలను అందించారు.అలాగే మాజీ సర్పంచ్ నీరజ వీరసింహారెడ్డి.మాజీ ఎంపిటిసి బ్రహ్మానంద రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి అనంతయ్య,కొత్తపల్లి గ్రామ గౌడ సంఘం తరపున రేణుక ఎల్లమ్మ వీధి నాటకానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి వారిని ముందుకు కొనసాగించారు.కొత్తపల్లి,లింగన్నపల్లి,కొత్తపల్లి తండా,మరికల్,వివిధ గ్రామస్తులు కూడా అండగా నిలుస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు సాగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకం అనేది తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన జానపద





కళారూపం.ఈ నాటకాలు ప్రధానంగా రేణుకా దేవి జీవితం,ఆమె భర్త జమదగ్ని మహర్షి, మరియు కుమారుడు పరశురాముని చుట్టూ తిరిగే పురాణ గాథలను ప్రదర్శిస్తాయి.ఈ వీధి నాటకాల్లోని ప్రధానాంశాలు జమదగ్ని మహర్షి ఆజ్ఞ మేరకు పరశురాముడు తన తల్లి రేణుకను వధించడం,ఆపై తండ్రిని కోరి మళ్ళీ ఆమెను పునర్జీవింపజేయడం వంటి కీలక ఘట్టాలను ప్రదర్శిస్తారు.ప్రదర్శన వికారాబాద్ జిల్లాలోని చౌడాపురం మండల కొత్తపల్లి గ్రామంలో మరియు ఇతర గ్రామాల్లో ఈ నాటకాలను భక్తిశ్రద్ధలతో ప్రదర్శిస్తారు.ఇవి సాధారణంగా రాత్రి సమయాల్లో ప్రారంభమై తెల్లవారుజాము వరకు కొనసాగుతాయి. గ్రామాల్లో పండుగల సమయంలో వీటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు.ఈ కార్యక్రమంలో పంతులు చెన్నయ్య, బాలయ్య,బాల్ చెన్నయ్య,జమదగ్ని చంద్రయ్య,శ్రీ రేణుక ఎల్లమ్మ పాత్ర ధరించిన బాలయ్య,శేఖర్,పోతురాజు పాత్ర ధరించిన జోగు శ్రీనయ్య మరియు చంద్రయ్య,గాడిద రాళ్ల నర్సింలు,చెన్నయ్య,శీన,నీరటి చెన్నయ్య,పెంటల శ్రీనివాస్,చెన్నయ్య, హోలియా వెంకటేష్,జంపన్న ఆంజనేయులు,నారద రామచందర్,చిటికెల ముని జోగు సతీష్ చందు,వెంకటయ్య,గోపాల్,లక్ష్మీదేవి ఆంజనేయులు మరియు రేణుక ఎల్లమ్మ వీధి నాటకంలో పాల్గొన్న భజన భక్తులు.

# పేద ధనిక వర్గాల భేదాలు లేవన్నారు

**-స్థానిక అంగన్వాడీ టీచర్ ను అభినందించిన సర్పంచ్ మీనాక్షి**



**తాండూరు మార్చ్ 25 ప్రజా జ్యోతి :-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహారంపై స్థానిక ప్రజలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక గ్రామ సర్పంచ్ మీనాక్షి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి, స్థానిక పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్లు అను నిత్యం



గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల కోసం ఇంటింటికి వెళ్లి అంగన్వాడీ కేంద్రాలు అందించే సేవల విషయమై నిత్యం అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు .అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం పై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా 18 ఏళ్ల కంటే తక్కువగా వయస్సున్న బాల బాలికల కు ప్రభుత్వా నిబంధనల ప్రకారం బాల్యవివాహాలను అరికట్టడం కోసం ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. పిల్లలందరూ సమానులే అనే భావన కేవలం అంగన్వాడీ కేంద్రాలలోనే మొదలవుతుందన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ కూడా అంగన్వాడి సేవలు పొందడంతో పుట్టబోయే శిశువు కూడా ఆరోగ్యవంతంగా జన్మిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తో పాటు స్థానిక గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఎందరో జీవితాలను మలుపుతిప్పిన ఓ ఆలయం

**కోటపల్లి మార్చ్ 25(ప్రజా జ్యోతి):** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా కోటపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ సిబ్బంది పాఠకులకు సందేశమిస్తున్నారు, గ్రంథాలయం ఓ దేవాలయం వంటిది పూర్వం అనాటి కాలంలో గ్రంథాలయం ఎందరో జీవితాలను మలుపు తిప్పింది నిశ్శబ్ద వాతావరణంలో మనసును ప్రశాంతంగా ఉంచుతూ చదువుకునేవారికి మరింత ఉత్సాహాన్ని పెంపొందింపజేస్తూ పాఠకులను ఆకర్షింపజేస్తుంది ప్రస్తుత కాలంలో యువతరమంతా స్మార్ట్ ఫోన్ లలో లీనమై చెడు వ్యసనాలకు బానిసలై బంగారం లాంటి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు ప్రస్తుత జీవితకాలంలో కూడా గ్రంథాలయాల ప్రాముఖ్యత మెరుగైందిగానే ఉంది కావున నేటి ఆధునిక కాలంలో సైతం యువకులు గ్రంథాలయాలను వినియోగించుకుని మీ జీవిత గమ్యలను



మలుపు తిప్పుకోవాలని ఈ 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో బాగంగా కోటపల్లి గ్రంథాలయ సిబ్బంది తెలిపారు.

## విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వల్ల క్రమశిక్షణ ధైర్యం ఆత్మవిశ్వాసం పెరుగుతాయి

**- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా**

**బంట్వారం మార్చి 25 (ప్రజా జ్యోతి):** కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ ధైర్యం ఆత్మవిశ్వాసం పెరుగుతాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా తెలిపారు, బుధవారం ఆదర్శ పాఠశాలలో కరాటే మాస్టర్ విద్యార్థులకు కరాటే క్లాసులు నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్ ఎల్లో బెల్ట్ అందజేశారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బ్యూలా మాట్లాడుతూ,,,, విద్యార్థులు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పొలాలకు వెళ్లే రహదారికి మరమ్మత్తులు

**-రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు**

**-గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్**

**తాండూరు మార్చ్ 25 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం చెన్గేష్ పూర్ గ్రామ శివారు నుండి రైతులు పంట పొలాలకు వెళ్లే రహదారి ఇన్నాళ్లుగా ఇబ్బందికరంగా ఉండడంతో జెసిపి సహాయంతో చదును చేయించడం జరిగిందని గ్రామ సర్పంచు వై ప్రవీణ్ కుమార్ గౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామంతో పాటు రైతులు పంటల సమయంలో రైతులు రాకపోకలకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం ఇరువైపులా ముళ్ళ పొదలు తొలగించడం, గోతులు పూడ్చడం వంటివి జెసిపి సహాయంతో లేవలింగ్ చేయించడం జరిగిందన్నారు. దీంతో గ్రామ ప్రజలతోపాటు రైతులు పంట పొలాలకు వెళ్లడం కోసం గత కొన్ని రోజులుగా ఉన్న సమస్య ప్రస్తుతం పరిష్కరించడం జరిగిందన్నారు. ఇదే రహదారిని మండలంలోని గౌతాపూర్ ప్రధాన రహదారికి లింకు రోడ్డుగా అభివృద్ధి చేసే అవకాశం కూడ ఉందన్నారు.



## బీసీ కాలనీలో డ్రైనేజీ సమస్యకు చెక్...



**పరిగి, మార్చి 25 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో బీసీ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు కౌన్సిలర్ పరిష్కారం చూపారు. డ్రైనేజీలో మురికి నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 13 వ వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ స్పందించారు.బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ రజిత వెంకటేష్ పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. డ్రైనేజీ పైపులు బ్లాక్ కావడంతో జేసీబీ సహాయంతో త్రవ్వకాలు నిర్వహించి మరల పాపులును అమర్చారు. దీంతో మురికి నీరు సాఫీగా వెళ్లేలా మారి సమస్య పూర్తిగా పరిష్కారమైంది.ఈ చర్యలతో కాలనీవాసుల సమస్య తీరడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తూ మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు నైపుణ్య శిక్షణ సర్టిఫికెట్ల ప్రదానం



**యాలాల :(మార్చ్25) ప్రజా జ్యోతి** లక్ష్మీనారాయణపూర్ గ్రామంలో మహిళలకు నైపుణ్య శిక్షణలు సర్టిఫికెట్ల ప్రదానం అమ్మాధారణ సొసైటీ ఆధ్వర్యంలో, ఎంఎస్ఎంఇ ఖాది గ్రామీణ సంస్థ సహకారంతో మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 20 మంది మహిళలకు డీటర్జెంట్ పౌడర్ లిక్విడ్ తయారీపై 6 రోజులపాటు శిక్షణ అందించారు.అలాగే ఎన్జీవో ఆధ్వర్యంలో మరో 30 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చారు.శిక్షణ పూర్తి చేసిన వారికి యాలల్ మండలం ఐకేపీ కార్యాలయంలో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో అధ్యక్షులు సునీత,ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. డాక్రా మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజా పాలన 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా



**మోమిన్ పేట్. మార్చి 25 (ప్రజా జ్యోతి)** ఈరోజు మోమిన్ పెట్ మండలంలో కాస్లాబాద్ గ్రామంలో ×జణూ ఇన్చార్జ్ సిడిపిఓ రిజ్వానా బేగం మాట్లాడుతూ గర్భిణీలు, పాలిచ్చే పిల్లల తల్లులు స్థానికంగా దొరికే పోషకాహారాలను ప్రతిరోజు తీసుకోవాలని, ఆకుకూరలు కూరగాయలు పప్పులు ప్రతిరోజు మనం తిని ఆహారంలో ఉండేలా చూసుకోవాలని, ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో లభించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే కార్యక్రమానికి వచ్చిన తల్లులతో వంట పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పుష్పలత,ధనలక్ష్మి,వైష్ణవి,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

